




# కరపత్రం


SINCE 2014

మంగళవారం జూన్ 3 2025 సంపుటి :0 సంచిక :229 - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ పేజీలు :4


# పదేళ్లలో నిర్లక్ష్యానికి గురైన వ్యవస్థలను చక్కదిద్దుతున్నాం: సీఎం రేవంత్‌రెడ్డి



»కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.
»మహిళలకు ?21 వేల కోట్ల సున్నా వడ్డీ రుణాలు అందించారు.
»పాఠశాలల నిర్వహణను మహిళలకు అప్పగించారు.
»మహిళా స్వయం సహాయక సంఘాల బస్సులను ఆర్టీసీకి అద్దెకు ఇవ్వడం ద్వారా వారికి ఆదాయం కల్పిస్తున్నారు.
»క్యూఆర్ కోడ్ కార్డు ద్వారా మహిళలకు ఉచిత వైద్య పరీక్షలు చేయించే పథకాన్ని ప్రవేశపెట్టనున్నారు.

హైదరాబాద్: రాష్ట్ర ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడమే తమ అజెండా అని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తాము బాధ్యతలు చేపట్టేనాటికి ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని చెప్పారు. పదేళ్లపాటు నిర్లక్ష్యానికి గురైన వ్యవస్థలను చక్కదిద్దుతున్నామన్నారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో సీఎం పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆ తర్వాత పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం రేవంత్‌రెడ్డి మాట్లాడారు.

### మహిళలకు క్యూఆర్ కోడ్.. ఉచితంగా వైద్యపరీక్షలు

"తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు మహిళలు మూలస్తంభాలు. కోటిమంది మహిళలను కోటీశ్వరులుగా మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. వారికి రూ.21వేల కోట్ల సున్నా వడ్డీ రుణాలు ఇచ్చాం. పాఠశాలల నిర్వహణ మహిళలకే అప్పగించాం. రుణాలిచ్చి బస్సులు కొనుగోలు చేయించాం. మహిళా సంఘాల బస్సులను ఆర్టీసీకి అద్దెకు తీసుకుని వాళ్లకి ఆదాయం కల్పిస్తున్నాం. క్యూఆర్ కోడ్ కార్డు ఇచ్చి మహిళలకు ఉచితంగా వైద్యపరీక్షలు చేయించే పథకాన్ని తీసుకొస్తాం. 2లో..



## తెలంగాణను దేశంలోనే సుసంపన్నంగా నిలిపేందుకు సీఎం రేవంత్ కృషి: భట్టి విక్రమార్క

- తెలంగాణను దేశంలోనే సుసంపన్నంగా నిలిపేందుకు సీఎం రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నారు.
- అమరవీరుల త్యాగాలతో ఏర్పడిన తెలంగాణపై దేశం చూపు ఉందని పేర్కొన్నారు.
- డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో కులమతాలకు అతీతంగా విద్యను అందిస్తున్నాం. మధిర నియోజకవర్గంలోని బోనకల్ మండలం రెండో పైలట్ మండలంగా ఉంది.
- రెవెన్యూ శాఖను పటిష్టం చేసేందుకు ప్రతి గ్రామానికి పరిపాలనాధికారిని నియమిస్తున్నాం.
- దేశంలో ఎక్కడా లేని విధంగా సన్నబియ్యం పంపిణీ చేస్తున్నాం.



ఖమ్మం: తెలంగాణను దేశంలోనే సుసంపన్నంగా నిలిపేందుకు సీఎం రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నారని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఎందరో అమరవీరుల త్యాగాలతో ఏర్పడిన తెలంగాణపై దేశంలోని అన్ని రాష్ట్రాల చూపు ఉండేలా చేశామని చెప్పారు. ఖమ్మంలో నిర్వహించిన రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో భట్టి విక్రమార్క మాట్లాడారు.

"తెలంగాణ ఆవిర్భవించి నేటితో 11 ఏళ్లు పూర్తయింది. రాష్ట్రం కోసం ప్రాణాలర్పించిన అమరవీరులకు నివాళులర్పిస్తున్నాను. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ మాటలను స్ఫూర్తిగా తీసుకుని యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను తీసుకొచ్చాం. కులమతాలకు అతీతంగా విద్యను అందిస్తున్నాం. మధిర నియోజకవర్గం బోనకల్ మండలాన్ని రెండో పైలట్ మండలంగా తీసుకున్నాం. 2లో..

## డాలస్ సభ విజయవంతం..

### జై తెలంగాణ నినాదాలతో హోరెత్తించిన ఎన్ఆర్ఐలు



హైదరాబాద్: బీఆర్ఎస్ అంటేనే భారీ బహిరంగ సభలకు పెట్టింది పేరు. భారీ బహిరంగ సభలు నిర్వహించడంలో బీఆర్ఎస్‌కు సాటి మరెవ్వరూ లేరు. వేదిక ఏదైనా.. జనసమీకరణలో సరికొత్త రికార్డులు సృష్టించడం ఆనవాయితీగా వస్తున్నది. ఇటీవల హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో నిర్వహించిన పార్టీ రజతోత్సవ సభే దీనికి నిదర్శనం. తాజాగా అమెరికాలోని డాలస్‌లో నిర్వహించిన సభకూ జనం పోటెత్తారు. దేశం కాని దేశంలో సభను నిర్వహించినప్పటికీ ఎన్ఆర్ఐలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. డాక్టర్ పెప్పర్ ఎరీనాలో జరిగిన బీఆర్ఎస్ రజతోత్సవం, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకకు అమెరికావ్యాప్తంగా నుంచే కాకుండా ప్రపంచవ్యాప్తంగా తరలివచ్చిన బీఆర్ఎస్ కార్యకర్తలతో సభాస్థలి గులాబీమయమైంది.
2లో..



## 'జై తెలంగాణ' నినాదం ఓ పార్టీది కాదు: మంత్రి శ్రీధర్‌బాబు

'జై తెలంగాణ' రాష్ట్ర ప్రజల నినాదమని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. 'జై తెలంగాణ' నినాదంపై ఒకరు పేటెంట్ ఏమీ తీసుకోలేదన్నారు.



2లో

## ఆగస్టు 15 నాటికి భూసమస్యలు పరిష్కరిస్తాం: పొంగులేటి



2లో

కరపత్రం
తెలుగు దిన పత్రిక
మంగళవారం జూన్ 3 2025

# పదేళ్లలో నిర్లక్ష్యానికి గురైన వ్యవస్థలను చక్కదిద్దుతున్నాం: సీఎం రేవంత్‌రెడ్డి

మొదటిపేజీ తరువాయి

**ఏడాదిలోపే రుణమాఫీ చేశాం**

రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రజాప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు చేపట్టింది. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే రూ.2లక్షలలోపు రుణాలను మాఫీ చేశాం. ఆ పథకం కింద రైతుల ఖాతాల్లో రూ.26వేల కోట్లు జమ చేశాం. సన్నవడ్లు పండించిన రైతులకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇస్తున్నాం. దీనివల్ల రాష్ట్రంలో సన్నవడ్ల సాగు గణనీయంగా పెరిగింది. ఇవాళ రూ.2.75 లక్షల మెట్రిక్ టన్నుల సన్నధాన్యం ఉత్పత్తి అవుతోంది. రైతుల భూములపై వివాదాలు లేకుండా చేయడమే ప్రభుత్వ లక్ష్యం. అందుకే భూభారతి తీసుకొస్తున్నాం.

**తెలంగాణ విప్లవాత్మక నిర్ణయంతో కేంద్రంలో కదలిక**

ఉద్యోగ నియామకాల్లో దేశంలోనే తెలంగాణ అగ్రస్థానంలో ఉంది. నిరుద్యోగుల ఆకాంక్షలను నెరవేరుస్తూ వారి విశ్వాసాన్ని పొందాం. సివిల్స్‌కు ఎంపికైన వారికి ప్రోత్సాహకంగా రూ.లక్ష అందజేస్తున్నాం. విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంచేందుకు యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేశాం. గురుకుల విద్యార్థులంతా ఒకే ప్రాంగణంలో ఉండాలనేది మా ప్రభుత్వ ఉద్దేశం. ప్రతి నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తున్నాం. రూ.200 కోట్లతో ఆయా చోట్ల భవన నిర్మాణాలు చేపట్టాం. మా ప్రభుత్వం అధికారంలోకి రాగానే విద్య, వైద్య రంగాన్ని ప్రక్షాళన చేశాం. ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యార్థులకు డైట్, కాస్మోటిక్ ఛార్జీలను పెంచాం. ఉస్మానియా ఆసుపత్రికి పూర్వవైభవం తీసుకొస్తాం. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం పరిమితిని రూ.10లక్షలకు పెంచాం. వందేళ్లలో జరగని కులగణను తెలంగాణ ప్రభుత్వం చేపట్టింది. ఈ విప్లవాత్మక నిర్ణయంతో కేంద్ర ప్రభుత్వంలోనూ కదలిక వచ్చింది. వచ్చే జనగణనలో కులగణన కూడా చేర్చుతామని కేంద్రం ప్రకటించింది" అని సీఎం వివరించారు.

**9 మంది ఉద్యమకారులకు నగదు బహుమతి అందజేసిన సీఎం**

తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన తొమ్మిది మందికి రూ.కోటి నగదును సీఎం రేవంత్‌రెడ్డి అందజేశారు. ఉద్యమ సమయంలో ప్రజల గుండెల్లో నిలిచిన కవులు, కళాకారులు సాహితీవేత్తలకు నగదు పురస్కారం అందిస్తామని తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ సమయంలో సీఎం ప్రకటించారు. ఈ నేపథ్యంలో ఎక్కా యాదగిరిరావు, అందెశ్రీ, సుద్దాల అశోక్‌తేజ, జయరాజు, పాశం



యాదగిరికి నగదు పురస్కారాన్ని అందించారు. దివంగత గూడ అంజయ్య, గద్దర్, బండి యాదగిరి తరఫున వారి కుటుంబసభ్యులు అందుకున్నారు. విదేశీ పర్యటనలో ఉన్న గోరటి వెంకన్న తరఫున ఆయన కుమార్తె పురస్కారాన్ని స్వీకరించారు.

## కవితకు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చిన హరీశ్ రావు



**కరపత్రం ప్రతినిధి ప్రతినిధి జూన్ 2**

బీజేపీ తో బీఆర్ఎస్ పొత్తుపై హరీశ్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు.బీజేపీ తో బీఆర్ఎస్ పొత్తుపై హరీశ్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. బీజేపీతో పొత్తు ప్రసక్తి లేదని హరీశ్ రావు క్లారిటీ ఇచ్చారు. బీజేపీతో పొత్తు, విలీనం వార్తలపై ఆయన స్పందించారు. కేసీఆర్ నాయకత్వంలో ఒంటరిగానే వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తుందని, మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమని హరీశ్ రావు అన్నారు.

**బీజేపీ తో బీఆర్ఎస్ పొత్తుపై ...**

దీంతో కల్వకుంట్ల కవిత ఆరోపణలకు హరీశ్ రావు కౌంటర్ ఇచ్చారు. ఎట్టి పరిస్థితుల్లో బీజేపీతో పొత్తు పెట్టుకోవడం జరగదని, నీటిని ఏపీ తరలించుకు పోతుంటే బీజేపీ ఏం చేస్తుందని హరీశ్ రావు ప్రశ్నించారు. అందరూ అనుకుంటున్నట్లుగా బీజేపీతో బీఆర్ఎస్ విలీనం అంటూ వస్తున్న వార్తలను హరీశ్ రావు కొట్టిపారేశారు. ఈసారి బీఆర్ఎస్ విజయం ఖాయమని కూడా హరీశ్ రావు అన్నారు.

## ఉత్తమ సేవలకు గుర్తింపు...

**కరపత్రం ప్రతినిధి గోదావరిఖని జూన్ 02:**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని విధి నిర్వహణలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులు, సిబ్బందికి తెలంగాణ ప్రభుత్వం మహోన్నత, సేవా పతకాలను ప్రకటించింది. ఇందులో భాగంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి జోన్ డిసిపి పుల్ల కరుణాకర్ తెలంగాణ పోలీసు సేవ పతకంకు ఎంపిక కావడం జరిగింది. పెద్దపల్లి డీసీపీ సోమవారం రామగుండం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ పోలీసు సేవా పతకంకు ఎంపికైన పెద్దపల్లి డిసిపి పుల్ల



కరుణాకర్ ని సీపీ అభినందించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీస్ శాఖ లో అంకితభావంతో, నీతి నిజాయితీగా విధులు నిర్వహించే అధికారులకు, సిబ్బందికి తప్పకుండా గుర్తింపు దక్కుతుందని తెలిపారు. ఉత్తమ సేవా పతకాలు అందుకున్న అధికారులు మరింత ఉత్సాహంతో విధులు నిర్వహించి పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



– జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ

**కరపత్రం ప్రతినిధి సంగారెడ్డి ప్రతినిధి:**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర వైద్య, ఆరోగ్య కుటుంబ సంక్షేమ సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. జిల్లాలో అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి తన ప్రసంగం ద్వారా విశదపరిచారు. ఈ సందర్భంగా తెలంగాణ అమరవీరుల కుటుంబాలను ఘనంగా సన్మానించారు. విద్యార్థుల ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రతిబింబించేలా వివిధ శాఖల ఆధ్వర్యంలో శకటాలను ప్రదర్శించారు. వ్యవసాయ, ఉద్యానవన, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, అటవీ, పాడి పరిశ్రమ అభివృద్ధి సహకార సమాఖ్య, జిల్లా వైద్య , ఆరోగ్య శాఖ, మహిళా శిశు సంక్షేమం, నీటి పారుదల, ఫిషరీస్, వివిధ శాఖల ఆధ్వర్యంలో స్టాల్స్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ జిల్లా కలెక్టర్, ఇతర అధికారులతో కలిసి ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించారు. తెలంగాణ అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించిన మంత్రి మాట్లాడుతూ అమరవీరుల త్యాగాల పునాదులపై, పోరాడి సాధించుకున్న తెలంగాణ నేడు అన్ని రంగాలలో అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందన్నారు . రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల స్ఫూర్తితో తెలంగాణ ప్రగతిలో అన్ని వర్గాల ప్రజలు మమేకం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో కలెక్టర్ క్రాంతి వల్లూరు, ఎస్పీ పరితోష్ పంకజ్ , నారాయణఖేడ్ శాసన సభ్యులు సంజీవ్ రెడ్డి, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంజయ్య, అదనపు కలెక్టర్లు మాధురి, చంద్రశేఖర్, వివిధ శాఖల అధికారులు, పుర ప్రముఖులు, ప్రజలు పాల్గొన్నారు.

## 'జై తెలంగాణ' నినాదం ఓ పార్టీది కాదు: మంత్రి శ్రీధర్‌బాబు

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: 'జై తెలంగాణ' రాష్ట్ర ప్రజల నినాదమని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. 'జై తెలంగాణ' నినాదంపై ఒకరు పేటెంట్ ఏమీ తీసుకోలేదన్నారు. ఇది ఓ పార్టీకి సంబంధించిన నినాదం కాదని స్పష్టం చేశారు. " కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చింది కాళేశ్వరంపై వేసిన ఓ దర్యాప్తు కమిషన్. స్వతంత్ర దర్యాప్తు కమిషన్‌ను రాజకీయంగా విమర్శించడం ఏంటి? భారాస, భాజపా కలిసి నడుస్తున్నాయని కవిత చెప్పారు. అదే మాట గతంలో మేం చెప్తే.. భారాస, భాజపా నేతలు హడావుడి చేశారు. ఆ రెండు పార్టీల మధ్య బంధాన్ని కేసీఆర్ కుమార్తె స్వయంగా చెప్పారు. కవిత వ్యాఖ్యలపై భాజపా, భారాస నాయకులు సమాధానం చెప్పాలి." అని శ్రీధర్‌బాబు డిమాండ్ చేశారు.

## ఆగస్టు 15 నాటికి భూసమస్యలు పరిష్కరిస్తాం: పొంగులేటి

మొదటిపేజీ తరువాయి

జనగామ: ఆగస్టు 15 నాటికి భూసమస్యలు పరిష్కరిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. పాలకుర్తిలో పర్యటిస్తున్న ఆయన భూసమస్యలపై మాట్లాడారు. భూభారతితో రెవెన్యూ సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. "జూన్ 3 నుంచి ఈ నెల 20 వరకు అధికారులే ప్రజల వద్దకు వస్తారు. రెవెన్యూ వ్యవస్థ గ్రామాలకు వచ్చి సమస్యలు పరిష్కరిస్తుంది. అన్ని మండలాల్లో శిక్షణ ఇచ్చిన సర్వేయర్లతో సర్వే నిర్వహిస్తాం. ఇళ్లు ఇచ్చే ప్రక్రియ నిరంతరం కొనసాగుతుంది. రాబోయే రోజుల్లో కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తాం"అని మంత్రి తెలిపారు.

## ఏపీలో అద్భుతంగా అభివృద్ధి.. తెలంగాణ వెలవెల: ఎంపీ ఈటల రాజేందర్



హైదరాబాద్: తెలంగాణ ఉద్యమాన్ని కాంగ్రెస్ పార్టీ అణచివేసిందని.. తప్పనిసరి పరిస్థితుల్లో ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చిందని భాజపా ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. మూడు తరాల ఉద్యమంలో అసువులు బాసిన విద్యార్థులకు నివాళు లర్పిస్తున్నట్లు తెలిపారు. నాంపల్లిలోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.

"తెలంగాణ మలిదశ ఉద్యమంలో అన్ని పార్టీలూ ఏకమై సంఘటితంగా పోరాటం చేశాయి. ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు భాజపా అన్ని విధాలుగా సహకరించింది. కేసీఆర్ తొమ్మిదిన్నరేళ్లలో నిరంకుశ పాలన చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర అవుతున్నా అమరుల కుటుంబాలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదు. భారాస పేరు చెప్పి కాంగ్రెస్ తప్పించుకుంది. తెలంగాణ కంటే ఏపీ జీడీపీ, ఆదాయం తక్కువ. ఏపీ అద్భుతంగా అభివృద్ధి చెందుతుంటే తెలంగాణ వెలవెలబోతోంది. సీఎం రేవంత్‌రెడ్డి దిల్లీకి వెళ్లి ప్రధానిని పెద్దన్న అంటారు.. గల్లీకి వచ్చి విమర్శిస్తారు. తెలంగాణ ప్రజల ఆశలను భారాస, కాంగ్రెస్ కల్లలు చేశాయి. ఇక్కడ భాజపా అధికారంలోకి రావడం ఖాయం.. అప్పుల ఊబిలో ఉన్న రాష్ట్రాన్ని గట్టెక్కించడం తథ్యం. భారాస నేత హరీశ్‌రావు, నేను ఎందుకు కలుస్తాం? ఫోన్ ట్యాపింగ్ కేసు ఏమైంది? భారాస హయాంలోని ఒక్క అవినీతి, అక్రమాలపైనైనా చర్యలు తీసుకున్నారా?" అని ఈటల ప్రశ్నించారు.

## తెలంగాణను దేశంలోనే సుసంపన్నంగా నిలిపేందుకు సీఎం రేవంత్ కృషి: భట్టి విక్రమార్క



మొదటిపేజీ తరువాయి

రెవెన్యూ శాఖను పటిష్ఠం చేసేందుకు ప్రతి గ్రామానికి పరిపాలనాధికారిని నియమిస్తున్నాం. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సన్నబియ్యం పంపిణీ చేస్తున్నాం.

ఆడబిడ్డల ప్రయాణ ఖర్చుల గురించి ఆలోచించి ఉచిత బస్సు సౌకర్యం కల్పించాం. గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నాం. రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇళ్లను కేటాయించాం. ప్రస్తుత యాసంగికి బోనస్ చెల్లించనున్నాం. బాలిక పుట్టడం అదృష్టంగా భావించాలని 'మా పాప.. మా ఇంటి మణిదీపం' అనే కార్యక్రమాన్ని చేపట్టాం. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థుల పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ అందిస్తున్నాం. ఖమ్మం నగరం చుట్టూ జాతీయ రహదారులు రానున్నాయి. రింగ్ రోడ్డుకు చర్యలు చేపట్టాం. మున్నేరు నదిపై తీగల వంతెన నిర్మాణం చేపడుతున్నాం" అని భట్టివిక్రమార్క వివరించారు.

## డాలస్ సభ విజయవంతం..

### జై తెలంగాణ నినాదాలతో హోరెత్తించిన ఎన్‌ఆర్‌ఐలు



మొదటిపేజీ తరువాయి

జై తెలంగాణా నినాదాలతో సభా ప్రాంగణం మారుమ్రోగింది. గులాబీ జెండాలు, తెలంగాణ ఆట, పాటలతో ఎన్‌ఆర్‌ఐలు సందడి చేశారు. ప్రవాస చిన్నారులు, మహిళలు తెలంగాణా సంస్కృతిని ప్రతిబింబించే నృత్యాలతో అలరించారు. బతుకమ్మ పాటలకు కోలాటాలు ఆడుతూ మహిళలు ఉత్సాహంగా నృత్యాలు చేశారు. కేటీఆర్ స్పీచ్‌కు మంచి స్పందన లభించింది.

తెలంగాణ మట్టివాసనను అమెరికాకు మోసుకొచ్చిన ప్రవాసులు తమ శ్రమను, సమయాన్ని అభివృద్ధికి వినియోగించడం ఆనందించాల్సిన విషయమమని ఎన్‌ఆర్‌ఐలను ఉద్దేశించి కేటీఆర్ అన్నప్పుడు చప్పట్లతో మారుమ్రోగింది. తెలంగాణా రత్నాలుగా, భరతమాత ముద్దుబిడ్డలుగా, తెలుగుతేజాలుగా అమెరికాలో అందరూ రాణించాలని, తెలంగాణా నినాదాన్ని గట్టిగా-గర్వంగా చాటిచెప్పాలని చెప్పడంతో సంబురపడ్డారు. అంతకుముందు బీఆర్ఎస్ ఎన్‌ఆర్‌ఐ అమెరికా విభాగం అధ్యక్షుడు తన్నీరు మహేష్ స్వాగతోపన్యాసం చేశారు. బీఆర్ఎస్ ఎన్‌ఆర్‌ఐ గ్లోబల్ కన్వీనర్ మహేష్ బిగాల సభికులకు ధన్యవాదాలు తెలిపారు.

# ఎల్లంపేట మున్సిపాలిటీ
# నూతన మునిసిపాలిటీకి మొదటి కమీషనర్

**– కమీషనర్ గా బాధ్యతలు స్వీకరించిన శ్రీ నిత్యానందం**
**– కమిషనర్ ను అభినందించిన బి.ఆర్.ఎస్ నాయకులు**



ఎల్లంపేట మొదటి మునిసిపల్ కమీషనర్ గా బాధ్యతలు స్వీకరించిన శ్రీ నిత్యానందం ను అభినందించిన మునిసిపల్ బి.ఆర్.ఎస్ నాయకులు

కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి
మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా లోని మేడ్చల్ మండల పరిధిలోని ఎల్లంపేట గ్రామపంచాయతీని మునిసిపాలిటీగా మార్చుతూ చుట్టుపక్కల పలు గ్రామాలను మునిసిపల్ పరిధిలోనికి తీసుకొచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ఏర్పరిచిన ఎల్లంపేట మున్సిపాలిటీ కార్యాలయాన్ని ప్రస్తుత గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేశారు.నిన్నటి వరకు గ్రామపంచాయతీలుగా ఉన్న పలు గ్రామాల నుండి రికార్డులన్నీ మునిసిపల్ కార్యాలయానికి బదిలీ చేస్తున్నారు.నూతనంగా మునిసిపాలిటీగా ఏర్పడ్డ ఎల్లంపేట కు కమీషనర్ గా వచ్చి ఇటీవల బాధ్యతలు స్వీకరించిన శ్రీ నిత్యానందం గారిని మునిసిపల్ పరిధిలోని పలువురు బి.ఆర్.ఎస్ నాయకులు కలిసి అభినందనలు తెలియజేసారు.మునిసిపల్ పరిధిలోని బి.ఆర్.ఎస్ నాయకుల అభినందనలకు ఎల్లంపేట్ నూతన మొదటి కమిషనర్ శ్రీ నిత్యానందం గారు కృతజ్ఞతలు తెలియజేశారు.నూతనంగా ఏర్పడ్డ ఎల్లంపేట గ్రామపంచాయతీ మున్సిపల్ కేంద్రంగా మారడం చుట్టుపక్కల గ్రామాలు మునిసిపల్ పరిధిలోకి రావడం తో ఒక నూతన మునిసిపల్ పాలనా వ్యవస్థ రూపొందించాల్సిన అవసరం ఉందని కమిషనర్ శ్రీ నిత్యానందం గారు అన్నారు.నూతన మునిసిపల్ పాలన వ్యవస్థీకరణకు తాము సంపూర్ణంగా సహకారం అందిస్తామని, అందుకొరకు అధికారుల కృషికి తోడుగా ఉంటామని బి ఆర్ ఎస్ నాయకులు శ్రీ సద్ది సురేష్ రెడ్డి, రాజ మల్లారెడ్డి, మల్లిగారి కరుణాకర్ తదితర బి.ఆర్.ఎస్ నాయకులు కమిషనర్ గారితో అన్నారు.నూతన మునిసిపాలిటీ పాలనను గాడిలో వేయడానికి,నూతన పాలనను పరిచయం చేయడానికి ప్రజలు అన్ని పార్టీల నాయకులు అధికారులు అనధికారుల సహకారం అవసరం అని శ్రీ నిత్యానందం గారు బిఆర్ఎస్ నాయకులతో అన్నారు.ఎల్లంపేట మున్సిపల్ కమిషనర్గా ఇటీవల పదవి బాధ్యతలు చేపట్టిన నిత్యానంద్‌ను బిఆర్ఎస్ నేతలు శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు.ఈ కార్యక్రమంలో డబిల్ పూర్ పీఏసీఎస్ చైర్మన్ సురేష్ రెడ్డి, మాజీ సర్పంచులు రాజమల్లారెడ్డి, మాజీ సర్పంచ్ మల్లిగారి కరుణాకర్, శ్రీమతి సద్ది నిశిత రెడ్డి, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి సుదర్శన్, జిల్లా మాజీ కో ఆప్షన్ సభ్యుడు గౌస్, నాయకులు వెంకటేష్, హరత్ రెడ్డి, యూనిస్ పాష, సత్యనారాయణ, శ్రీనివాస్ గౌడ్, రామోదర్ రెడ్డి, భైరి సంజీవయ్య, చిన్నోళ్ళ జీవన్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఆధ్వర్యంలో ఘన వ్యర్థ పదార్థాలపై అవగాహన...




**కరపత్రం ప్రతినిది బోధన్ జూన్ 02..**
బోధన్ పట్టణ మున్సిపల్ ఆధ్వర్యంలో ఘన వ్యర్థ పదార్థాల నిర్వహణపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. సోమవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు మున్సిపల్,ఐకేపీ సిబ్బంది ఫ్లెక్సీలు,ప్లకార్డులు చేత పట్టుకుని వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఒక మార్పు అభివృద్ధికి మలుపు అనే నినాదంతో అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ చేపట్టి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ వెంకటనారాయణ, మేనేజర్ రమేష్, డిఈ యోగేష్, ఐకెపి శ్రీనివాస్, వార్డు ప్రత్యేక అధికారులు, ఆయా పార్టీల నాయకులు, పట్టణ ప్రజలు, మున్సిపల్, ఐకేపీ సిబ్బంది పాల్గొన్నారు.

## బోధన్ లో అమరవీరులకు ఘన నివాళులు...

సాయికృష్ణ కట్కం, కరపత్రం ప్రతినిధి
తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద గల అమరవీరుల స్తూపం వద్ద అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఏర్పాటులో అమరవీరుల త్యాగాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి మారోజు సుధాకర్ చారి, పట్టణ అధ్యక్షులు గోపి కిషన్, మాజీ ఫ్లోర్ లీడర్ మాసిని వినోద్, పట్టణ బిజెపి ప్రధాన కార్యదర్శి పవన్ కుమార్, బీజేవైఎం అధ్యక్షులు గౌతమ్ గౌడ్, బివిఎస్ అధ్యక్షుడు లింగం, సాగర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతి సదస్సులు సద్వినియోగం చేసుకోవాలి...

సాయికృష్ణ కట్కం, కరపత్రం ప్రతినిధి
భూ భారతి అవగాహన సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని బోధన్ తహసీల్దార్ విఠల్, సాలూర తహసీల్దార్ శశి భూషణ్ లు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న భూ భారతి చట్టంలో నేటి నుండి ఈ నెల 20వరకు బోధన్ పట్టణంతో పాటు ఉమ్మడి మండలాలలోని ఆయా గ్రామాలలో నిర్వహిస్తున్న సదస్సులో భూ సంబంధిత సమస్యలు ఉన్న రైతులు తమ సమస్యలను పరిష్కరించుకోవాలని తహసీల్దార్లు సూచించారు.

## యోగ ద్వారా మానసిక ప్రశాంతత దొరుకుతుంది... శ్రీనివాస్ గౌడ్

**కరపత్రం ప్రతినిది బాన్సువాడ జూన్ 2**
ప్రతి ఒక్కరి జీవితంలో యోగ భాగమైనట్లయితే వారి జీవన విధానం మానసిక ప్రశాంతతతో పాటు ఆరోగ్యంగా ఉంటారని యోగ ప్రక్షికకులు శ్రీనివాస్ గౌడ్ అన్నారు. సోమవారం బాన్సువాడ మున్సిపల్ కార్యాలయంలో కేంద్ర ప్రభుత్వం ఆయుష్ మంత్రిత్వ శాఖ ఆదేశానుసారం ఆయుష్ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మున్సిపల్ ఉద్యోగులకు యోగ, శాకాహారంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగా ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలని, శాఖాహార భోజనం భుజించడం వల్ల ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీహరి రాజు, మున్సిపల్ ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు...







**కరపత్రం ప్రతినిధి బోధన్ జూన్ 02..**
బోధన్ పట్టణంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా సోమవారం పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ వికాస్ మహతో, మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమీషనర్ వెంకటనారాయణ, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ విఠల్ ల చేతుల మీదుగా జాతీయ జండా ఆవిష్కరణ చేసి జాతీయ గీతం ఆలపించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## స్నేహ సొసైటీలో అవతరణ దినోత్సవ వేడుకలు

**– జాతీయ జెండా ఆవిష్కరించిన సిద్ధయ్య...**






**కరపత్రం ప్రతినిధి నిజామాబాద్ జూన్ 02 :**
నగరంలోని మారుతి నగర్ లోని స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ వారి దివ్యాంగ పాఠశాలలు,హెచ్ఐవి నివారణ కార్యక్రమంల సంయుక్త ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా జరిగాయి.జాతీయ జెండాను ఎగురవేసి,తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలవేసి,కేక్ కట్ చేసి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీకన్స్ట్రక్షన్,కార్యదర్శి, ఎస్.సిద్దయ్య పాల్గొని ప్రసంగించారు.తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు ఎందరో వ్యక్తులు ప్రాణం చేశారని దీని కొరకు 1200 మంది తెలంగాణవాసులు వారి జీవితాలను త్యాగం చేశారని వారిని అందరిని స్మరించుకొని వారి త్యాగాలను గుర్తు చేసుకోవడానికి తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను నిర్వహించుకుంటున్నామని ఆయన తెలిపారు.నీళు ,,నిధులు,నియామకాలు అనే అజెండాతో తెలంగాణ రాష్ట్ర వాదం గట్టిగా వినిపించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని నేడు తెలంగాణ అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతూ,యువత స్వయం సమృద్ధి సాధించడానికి కృషి చేస్తుందని తెలిపారు.స్నేహ సొసైటీ దివ్యాంగుల పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలు నిర్వహించుకోవడం ఆనందదాయకం అన్నారు.ఈ కార్యక్రమంలో స్నేహ సొసైటీ కోశాధికారి శివప్రసన్న,అంధుల ప్రత్యేక పాఠశాల ప్రిన్సిపల్ ఎస్ జ్యోతి, మానసిక వికలాంగుల పాఠశాల ప్రిన్సిపాల్ రాజేశ్వరి,లోకల్ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ బాబా గౌడ్,వైస్ చైర్మన్ జీవన రావు,టిఐ ప్రాజెక్టు మేనేజర్ బాలరాజు,ప్రమీల తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో దివ్యాంగ విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్నేహ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న వివిధ ప్రాజెక్టులలో పని చేసే సిబ్బందిని సన్మానించారు.సన్మానం పొందిన వారిలో ఎన్. విమల,ఉపాధ్యాయురాలు,అన్విత కౌన్సిలర్, ఇంద్రాణి, ఉపాధ్యాయురాలు,రవిరాజ్ అవుట్ రీచ్ వర్కర్లు ఉన్నారు.అనంతరం స్నేహ సొసైటీ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్న అతిధులైన ఎస్ జ్యోతి, పి రాజేశ్వరి,బాబా గౌడ్,జీవన్రావు, సిద్దయ్య, ప్రమీల,బాలరాజులను సన్మానించారు.ఈ కార్యక్రమంలో స్నేహ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న మానసిక దివ్యాంగుల పాఠశాల విద్యార్థులు,సిబ్బంది,అందుల ప్రత్యేక పాఠశాల విద్యార్థులు,సిబ్బంది,స్నేహ టిఐ సిబ్బంది,హెచ్ఆర్జీలు పాల్గొన్నారు.

## జేఈఈ అడ్వాన్స్ మెయిన్స్ ఫలితాల్లో కాకతీయ విద్యార్థుల ప్రభంజనం

**– తొలి ప్రయత్నంలో ఐదుగురు విద్యార్థుల సత్తా...**

**కరపత్రం ప్రతినిధి నిజామాబాద్ స్పోర్ట్స్,జూన్ 02 :**
ఎలాంటి లాంగ్ టర్మ్ కోచింగ్ తీసుకోకుండానే ఉత్తమ ప్రతిభ కనబర్చారు. కళాశాలలో ఇచ్చిన శిక్షణతో జాతీయ ప్రవేశ పరీక్షలో మెరిశారు. సోమవారం విడుదలైన ఫలితాల్లో తమ విద్యార్థులు జాతీయస్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించినట్లు కాకతీయ విద్యాసంస్థల ఛైర్‌పర్సన్ సీహెచ్ విజయలక్ష్మి తెలిపారు.సాయి సర్వజిత్ (347), ఎల్.శివ (1299),ఎం.సంకీర్త్(6383), జి.వేదాక్షర్ (9524) ర్యాంకులు సాధించగా,వారిని అభినందించారు.డైరెక్టర్ సీహెచ్ రామోజీరావు మాట్లాడుతూ,జేఈఈ అడ్వాన్స్ 2025 ఫలితాల్లో జాతీయ స్థాయిలో అత్యుత్తమ ర్యాంకులు సాధించి తమ విద్యార్థులు నిజామాబాద్ స్థాయిలోనే కాకుండా రాష్ట్రస్థాయి,జాతీయ స్థాయిలో కూడా సత్తా చాటారని పేర్కొన్నారు.కాకతీయ డైరెక్టర్ సీహెచ్ తేజస్విని మాట్లాడుతూ,ఈ అత్యుత్తమ ఫలితాలు సాధించడానికి కాకతీయ ఐఐటి,నీట్ లోని ప్రత్యేక పాఠ్య ప్రణాళిక,అనుభవజ్ఞులైన అధ్యాపకుల బోధన,యాజమాన్య నిరంతర పర్యవేక్షణ,వారాంతపు పరీక్షలే ముఖ్య కారణమన్నారు.వివిధ కేటగిరీలలో ఆల్ ఇండియా ర్యాంకులు, ఇంటర్‌తో పాటు నేరుగా తొలి ప్రయత్నంలోనే సాధించినవేనని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ర్యాంకులు సాధించిన విద్యార్థులను కాకతీయ విద్యాసంస్థల ప్రిన్సిపల్ సందీప్ కులకర్ణి, వైస్ ప్రిన్సిపాళ్లు విధిత గౌడ్,శ్యాం,జ్యోష్న,అధ్యాపకుల బృందం అభినందించారు.

కరపత్రం తెలుగు దిన పత్రిక

మంగళవారం జూన్ 3 2025

# ఆర్ఎఫ్‌సిఎల్ లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిధి**



తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్ఎఫ్‌సిఎల్) లో వేడుకలు నిర్వహించారు. అనేక రకాల సాంస్కృతిక కార్యక్రమాలు, దేశభక్తి ప్రసంగాలు, ఉత్సాహభరితమైన అలంకరణలతో ఆర్ఎఫ్‌సిఎల్ లో వాతావరణం ఆనందం, దేశభక్తితో నిండిపోయింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీ ఈ ఓ అలోక్ సింగల్, సీజిఎం రాజహంస పాల్గొని జాతీయ జెండాను ఎగురవేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ వ్యవసాయ, రసాయన రంగాల వృద్ధి, పురోగతిలో ఆర్ఎఫ్‌సిఎల్, దాని ఉద్యోగుల అమూల్యమైన సహకారాన్ని చెప్పారు. సంస్థ నుండి నిరంతర మద్దతును హామీ ఇచ్చారు. రాష్ట్ర మొత్తం యూరియా ఉత్పత్తిలో ఆర్ఎఫ్‌సిఎల్ 25 శాతంకి దోహదపడుతుందని, తద్వారా రాష్ట్రంలో వ్యవసాయ వృద్ధికి భారీగా దోహదపడుతుందని ఆయన చెప్పారు. ఆర్ఎఫ్‌సిఎల్‌లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు రాష్ట్ర విజయాలను స్మరించుకోవడంలో దాని ఉద్యోగుల ఐక్యత, గర్వానికి ఉదాహరణ అని, ఇది తెలంగాణ ప్రగతి, శ్రేయస్సు కోసం ఆర్ఎఫ్‌సిఎల్ నిబద్ధతను బలపరిచిందనీ, అదే సమయంలో దాని శ్రామికశక్తిలో స్నేహ భావాన్ని పెంపొందించడం, సానుకూల, శక్తివంతమైన పని వాతావరణాన్ని సృష్టించడం జరిగిందని తెలిపారు.

# స్వచ్ఛంద సంస్థల ఐక్య వేదిక ఆధ్వర్యంలో అమరవీరులకు ఘన నివాళులు



**కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్రం దశాబ్దాల పోరాటాల తర్వాత, ఎన్నో త్యాగాల ఫలితంగా ఏర్పడిన రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం, ఇది కేవలం ఒక రాజకీయ సరిహద్దు కాదు, ఒక సంస్కృతి, భాష, సంప్రదాయాల ఒక ప్రత్యేకమైన రాష్ట్రం 2014 జూన్ 2 న, ఇది ఒక కొత్త రాష్ట్రంగా ఆవిర్భావించి నేటికీ పదకొండు ఏళ్ళు అవుతున్న తరుణంలో ఈ పాదకొండేళ్ళలో ఏలిన ప్రభుత్వాలు వందేండ్ల విధ్వంసం జరుగుతుందని సామాజిక కార్యకర్త మద్దెల దినేష్ ఆగ్రహం వ్యక్తం చేసారు. సోమవారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్వచ్ఛంద సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో అమరవీరుల స్తూపం దగ్గరికి చేరుకొని స్థూపానికి పూలమాలవేసి అనంతరం ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు గోలివాడ చంద్రకళ, కంది సుజాత, సరిత, రామ, శిరీష, గడప శ్రీకాంత్, మల్లికార్జున్, రమాదేవి, స్వరూప, రామ, విజయ తదితరులు పాల్గొన్నారు.

# మేదరి సంఘం కార్యాలయంలో తెలంగాణ అవతరణ దినోత్సవం



**కరపత్రం ప్రతినిధి గోదావరిఖని జూన్ 02:**

రామగుండం మున్సిపల్ ఏరియా మేదరి సంఘం కార్యాలయంలో తెలంగాణ అవతరణ దినోత్సవం జెండా వందనం కార్యక్రమం నిర్వహించారు. జెండాను ప్రధాన కార్యదర్శి గైని రాజనర్సు ఎగరవేసారు. సంఘం సభ్యులు ప్రధాన కార్యదర్శి గైని రాజనర్సు, రెడ్డి శ్యాంప్రసాద్, రెడ్డి సారయ్య, రెడ్డి ఈశ్వరి, సులువా సుగుణ, గైని సరోజన, శనిగరపు మల్లేష్, సులువ తిరుపతి, పందిళ్ళ సంతోష్, మేదర సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# డల్లాస్ బీఆర్ఎస్ రజతోత్సవాల్లో మన ఎన్ఆర్ఐలు

**కరపత్రం ప్రతినిధి గోదావరిఖని జూన్ 02:**





అమెరికా డల్లాస్ లో జరిగిన బీఆర్ఎస్ పార్టీ 25 సంవత్సరాల రజతోత్సవ కార్యక్రమంలో ఇండియాకు చెందిన ఎన్ఆర్ఐలు పాల్గొన్నారు. ఎమ్మెల్యే, మాజీ మంత్రి కేటీఆర్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ తో పాటు బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వాళ్ల హరీష్ రెడ్డి, రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ తో పాటు ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎన్ఆర్ఐలు పాల్గొన్నారు.

# శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ









**కరపత్రం ప్రతినిధి ఇల్లందకుంట జూన్ 2**

ఎందరో ఉద్యమకారుల ఆత్మ బలిదానాల వల్ల ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆకాంక్ష నెరవేరింది.తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా దేవస్థానం ముందు ఈవో సుధాకర్ జాతీయ పతాకాన్ని ఎగరవేయడం జరిగింది.ఈ సందర్భంగా, మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు దేవస్థాన చైర్మెన్ రామారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అనేకమంది యువకులు ఆత్మ బలిదానాలు చేసుకున్నారని బలిదానాలు చేసుకోవద్దని తెలంగాణ ప్రజల ఆకాంక్ష సరైందని ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం అందరిని ఒప్పించి మెప్పించి తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షను సోనియా గాంధీ నెరవేర్చారని అన్నారు.కానీ 10 సంవత్సరాలలో ప్రజల ఆకాంక్షలు నెరవేరలేవని,కెసిఆర్ కుటుంబం బాగుపడింది కానీతెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను మాత్రం నెరవేర్చలేరు, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజలకు ఇచ్చిన హామీలు ఉచిత బస్సు,రెండు వందల యూనిట్ల ఉచిత విద్యుత్,ఐదు వందలకు గ్యాస్ సిలిండర్,ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులు,రాజీవ్ ఆరోగ్యశ్రీ,10 లక్షల వరకు పెంపు,రైతు రుణ మాఫీ,రైతు బరోసా,సన్న బియ్యం పంపిణీ,భూ భారతి,సుమారు 60,000 వేల ఉద్యోగాలు,ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు,రాజీవ్ యువ వికాస క్రింద యువతి యువకులకు సబ్సిడీ లోన్లు ఈ విధంగా ఇంకా అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ప్రజాపాలన లో ప్రజలకు అందిస్తూ నిరంతరం రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి మంత్రులు పాటు పడుతున్నారని కొనియాడారు,రాష్ట్రంలోని గ్రామాల్లో,మున్సిపాలిటీలో మౌలిక వసతులు చేపట్టడం కోసం అనేక నిధులు మంజూరు చేస్తున్నారని అన్నారు,ఇప్పుడు దొరల పాలన పోయి ప్రజాపాలన కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు గోడిషాల పరమేష్ గోలి కిరణ్ కిషన్ రెడ్డి గోపాల్ రెడ్డి మల్లేష్ రాజేందర్ రామ్ రెడ్డి నగేష్ శ్రీనివాస్ దేవస్థానం సిబ్బంది మోహన్ మల్లారెడ్డి సురేందర్ రమేష్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక రాష్ట్ర అమరుల ఆశయ సాధనే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ధ్యేయం...

**– కాంగ్రెస్ పార్టీ ఓబిసి సెల్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పెండ్యాల మహేష్:**



**కరపత్రం ప్రతినిధి రామగుండం జూన్ 02**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని పెద్దపెల్లి జిల్లా అంతర్గాం మండలం పెద్దపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడి ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పెండ్యాల మహేష్ జాతీయ జెండాను ఆవిష్కరించి అనంతరం వారు మాట్లాడుతూ...ప్రత్యేక రాష్ట్రం కోసం అసువులు బాసిన అమరవీరుల ఆశయ సాధన లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ముందుకు పోతుందని, కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో పది సంవత్సరాలు దొరల గడిలా పాలన చూసామని, ఇప్పుడు ప్రజాపాలన కొనసాగుతుందని, అమరవీరులు ఏ ఆకాంక్ష కోసం వారి ప్రాణాలు త్యాగం చేశారో వారి ఆకాంక్ష వారి ఆశయాలు సాధించేవరకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ముందుంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పెండ్యాల మహేష్, గ్రామ శాఖ అధ్యక్షులు మెరుగు కుమార్ గౌడ్, కిసాన్ సెల్ అధ్యక్షులు పల్లె రవీందర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఓరేటి మహేష్ ,సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తమనవేని కోటి, గుజ్జుల సుధాకర్ రెడ్డి,నాడెం అంజన్న, ఉప్పుల అశోక్ ,బీరెల్లి ప్రశాంత్, బుష్పాక సాగర్, ఉప్పుల వెంకటేష్, పెండ్యాల వెంకటేష్, వేల్పుల కుమార్ , తమానవేణి మల్లయ్య, మేరుగు భూమయ్య, పైడిపెల్లి నందన్న, లేశెట్టి మల్లయ్య, గోలి సత్తయ్య,తమ్మన్నావేణి గంగయ్య, ఉప్పులేటి బానేష్, తమన్నావేణి పోచయ్య,మాదాసు రాజయ్య, బోయపోతు మల్లేష్, తమానవేణి మల్లేష్, తమ్మన్నావేణి రాజేష్,కోలా బాపు, పెండ్యాల సతీష్, మెరుగు సతీష్, బొగని తిరుపతి, మెరుగు నర్సయ్య, వడ్లకొండ శ్రీనివాస్, అగ్గిలా మల్లేష్, తమానవేణి రవి, తమానవేణి రాజు కుమార్, బోట్లకుంట లచ్చుమల్లు, రాజు గౌడ్, మానేంపెల్లి రమేష్, ఆడెపు కుమార్, ఆడెపు సంతోష్, మగ్గిడి అనిల్,మణిక మహేష్,అగ్గిలా రవి, బొట్లగుంట సాగర్, తదితరులు పాల్గొన్నారు.

# బిజిగిర్ షరీఫ్ దర్గాను సందర్శించిన ఏసిపి మాధవి సీఐ రామకృష్ణ గౌడ్





**కరపత్రం ప్రతినిధి ప్రతినిధి జమ్మికుంట జూన్ 2**

జమ్మికుంట మండలం బిజిగిర్ షరీఫ్ గ్రామంలోని హజ్రత్ సయ్యద్ ఇంకుషావలి రహమతుల్లా అలై దర్గా ఉర్సు ఉత్సవాలు ఈనెల ఏడో తేదీ శనివారం నుండి ప్రారంభం కానున్నది.ఈ సందర్భంగా హుజురాబాద్ ఏసీపీ మాధవి జమ్మికుంట పట్టణ సిఐ ఎస్.రామకృష్ణ గౌడ్ దర్గాకు సందర్శించి దర్గా వద్ద ట్రాఫిక్ నియంత్రణ గురించి బందోబస్తు గురించి కమిటీకు సలహాలు,సూచనలు ఇచ్చినారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగు జాగ్రత్తలు చెప్పినారు.ఈ సందర్భంగా దర్గా కమిటీ హుజురాబాద్ ఏసిపి మాధవి కి శాలువాతో సన్మానించినారు.ఈ కార్యక్రమంలో దర్గా కమిటీ అధ్యక్షుడు మొహమ్మద్ ఇక్బాల్,దర్గా కమిటీ ఉపాధ్యక్షుడు మొహమ్మద్ అబ్దుల్ కరీం,దర్గా కమిటీ కార్యనిర్వాహణ అధ్యక్షుడు మొహమ్మద్ తౌఫిక్ హుస్సేన్,దర్గా కమిటీ కార్యదర్శి మొహమ్మద్ జమాల్ అష్రఫ్,దర్గా కమిటీ సంయుక్త కార్యదర్శి మహమ్మద్ నయాముద్దీన్,దర్గా కమిటీ సభ్యులు మొహమ్మద్ అబ్బాస్,ఇమ్రాన్,ఇర్ఫాన్,సమీర్,అక్రమ్,అజ్మత్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు...

**– ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి ఠాకూర్...**





**కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిధి**

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం పాలకుర్తి మండల కేంద్రంలో ఘనంగా జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి ఠాకూర్ హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జాతీయ గీతం ఆలపించి,అనంతరం నాయకులు తెలంగాణ రాష్ట్ర సాధన పట్ల తమ గౌరవాన్ని, శ్రద్ధను వ్యక్తపరిచారు.తెలంగాణ ఏర్పాటుకు అహర్నిశలు కృషి చేసిన పోరాట యోధులను స్మరించుకుంటూ వారి త్యాగాలను కొనియాడారు. ఈ కార్యక్రమం భావోద్వేగపూరితంగా, అత్యంత గౌరవంతో సాగింది.అనంతరం గ్రామస్తులకు మిఠాయిలు పంపిణీ చేసి ,పలు సామాజిక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా మనాలి ఠాకూర్ మాట్లాడుతూ.... "తెలంగాణ ప్రజల త్యాగాలు, ఆత్మబలిదానాలతో ఏర్పడిన రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని , తెలంగాణ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరికి బాధ్యత ఉంటుందని ,కాంగ్రెస్ పార్టీ ప్రజల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాలకుర్తి మండలంలోని కాంగ్రెస్ పార్టీ గ్రామాధ్యక్షులు, కార్యకర్తలు, మహిళా నేతలు, యువజన ప్రతినిధులు, స్థానిక ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.